అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 25 డిసెంబర్ 2022 పేజీలు : 04

ప్రజలకు సేవచేసేందుకే సచివాలయ వ్యవస్థ

- గతానికి.. నేటికీ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి - అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 24 ప్రభాతవార్త

ప్రజలకు సేవచేయాలన్న సంకల్పంతో ముఖ్యంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 45వ డివిజన్‌లో ఉదయం 43వ డివిజన్‌లో సాయంత్రం స్థానిక కార్పొరేటర్లు చంద్ర మోహన్‌రెడ్డి, ఇషాక్‌లతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానికుల నుంచి సమస్యలు అడిగితెలుసుకుని ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దిశ నిర్దేశం చేస్తూప్రజలకు సంక్షేమాన్ని గడప వద్దకే అందించాలన్న సంకల్పంతో వార్డు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా ప్రజలకు ఆయా వ్యవస్థల ద్వారామేలు జరిగినప్పుడే ముఖ్యమంత్రి ఆశయానికి సార్థకత చేకూరుతుందన్నారు. కేవలం వచ్చామా.. వెళ్లామా అన్నరీతిలో కాకుండా తమ విధులను సేవా దృక్పతంతో నిర్వహించి అర్హులందరికీ న్యాయం చేయాలన్న దిశగా పనిచేయాలని సూచించారు. అతేకాకుండా సాంకేతిక కారణాల వల్ల ఎవరికన్నా సంక్షేమ పథకాలు అందకుంటే సానుకూల దృక్పతంతో వారికి ఆయా సమస్యలను వివరించడంతోపాటు అవకాశం ఉంటే ఆయా సాంకేతిక సమస్యలను అనుసరించి వారికి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. గత ప్రభుత్వానికి, నేటి ప్రభుత్వానికి ఉన్న తేడాని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ప్రజలకు మేలు చేసే అవకాశం ప్రజాప్రతినిదులకంటే సచివాలయ సిబ్బంది, వార్డు వాలెంటీర్లకే అవకాశం ఎక్కువగా ఉందని, బాద్యతా యుతంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్యలతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి సీఎం జగనన్న అజెండా - మంత్రి

శెట్టూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త

నవరత్నాలు సంక్షేమ పథకాలు ద్వారా గ్రామీణ ప్రజల సుఖ సంతోషాలతో ఉన్నారని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు. శనివారం కైరేవు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంనిర్వహించారు. సర్పంచు లక్ష్మిదేవి, జడ్పిటిసి మంజునాథ్, సింగిల్ విండో డైరెక్టర్ గంగాధర, ఎంపిటిసిలు ఘనంగా స్వాగతం పలికారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందిందని ఆమె తెలియజేశారు. విద్య, వైద్య రంగాల్లో మన రాష్ట్రంలో ముందడుగు ఉందని ప్రజలకు వివరించారు. నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చేస్తున్నామని విద్యార్థుల భవిష్యత్ తరాల కోసమే నాడునేడు పథకం ద్వారా అనేకమైన అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. వైఎస్ఆర్ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా గ్రామంలో 104 ద్వారా అనేకమైన చికిత్సలుగ్రామ ప్రజలకు అందిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వాన్ని అందిస్తున్న పథకం అన్ని కూడా గ్రామీణ ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు. ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది. అయితే వాటి ద్వారా ప్రజలు బాగుంటారు అన్న విషయాలపై జరిపే ప్రక్రియను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం ఇస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమంతరాయుడు, సర్పంచులు సత్యనారాయణరెడ్డి, ఈరన్న, విరుపాక్షిగౌడ్, ఎంపిటిసి గీతమ్మ, జడ్పిటిసి గుద్దెల నాగరాజు, రామభీమప్ప, భీమేష్, మాజీ సర్పంచు రమేష్, శ్యామ్‌సుందర్‌చౌదరి, సోమశేఖర్, డిప్యూటీ తహశీల్దారు మహేశ్వర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ గంగావతి, ఆర్‌డబ్ల్యూజె సురేంద్ర, ఎఈ జయకృష్ణ, ఇంజినీర్ కాంచన, విద్యాశాఖ శ్రీధర్, ఏపిఓ రమేష్, ఏఈఓ ఆంజినేయులు, హార్టికల్చర్ అధికారి గౌసియా బేగం, ఏపిఎం సదస్సు, పంచాయితీ కార్యదర్శిరుద్రన్న, విఆర్ఓ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు శ్రీరాములు, మల్లేష్, కృష్ణ, మహాలింగ, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్

రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పేరిట మెడికల్ మాఫియా

- మద్యం అమ్మకాలపై ఉన్నటువంటి శ్రద్ధ ప్రజారోగ్యంపై ఎందుకు లేదు - ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి

పామిడి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పేరిటి వైసీపీ ప్రభుత్వం మెడికల్ మాపియాను పెంచిపోషిస్తోందని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ధ్వజమెత్తారు. మండల పరిదిలోని దేవరపల్లిలో శనివారం టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ఆద్వర్యంలో కర్నూలు అమీలియో హాస్పటల్ వారు ఉచిత మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పెరుమాళ్ళ జీవానందరెడ్డి మాట్లాడుతూ మద్యం అమ్మకాలపై ఉన్నటువంటి శ్రద్ధ ప్రజారోగ్యంపై ఎందుకు లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలిన పాలకులు నవరత్నాలను తుంగలో తొక్కి దనార్జనే ద్యేయంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అందరికీ అందుబాటులో ప్రభుత్వ వైద్యమని ప్రచారమాధ్యమాల్లో ప్రకటిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ఆధిశగా చర్యలు చేపట్టడంలో విఫలం అయ్యారని ఫలితంగా గామీణప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యం కరువైందన్నారు. పెట్రోల్, డీజల్, వంటగ్యాస్, నిత్యవసర సరుకుల ధరలను పెంచుతూ ప్రజలపై మోయలేని భారాన్ని మెవుతున్న ప్రభుత్వం వారి నడ్డి విరుస్తోందని ఆరోపించారు. నిరుపేద ప్రజలకు అండగా ఉంటాం.. ఆదుకుంటామని తెలియజేస్తూ ఎంత ఖర్చైనా ప్రజలకు వైద్యసేవలను అందిస్తూ వారి ఆరోగ్యాల పరిరక్షణకు కృషి చేస్తామని పెరుమాళ్ళ జీవానందరెడ్డి వెల్లడించారు. అనంతరం ఉచిత మెగా వైద్యశిభిరం నందు అమీలియో హాస్పటల్ వైద్యనిపుణులు వందలాది మందికి వైద్యసేవలను అందించారు. ఉచిత మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన లభించగా వివిధరకాలరోగాలతో సతమతమవుతున్న వారంతా వైద్యసేవలు పొందేందుకు క్యూ కట్టగా అక్కడి ప్రాంతం కిటకిటలాడింది. అంతకుముందు గ్రామస్థులు పెరుమాళ్ళ జీవానందరెడ్డికి ఘనస్వాగతం పలుకుతూ ఆయనను సత్కరించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రోగులతో మాట్లాడుతున్న పెరుమాళ్ళ.

కేజీబీవీలో ఫుడ్ పాయిజన్ ఘటనపై విచారణ

మజ్జిగ శ్యాంపిల్ తీసుకున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు
విద్యార్థినుల ఆరోగ్యంపై వైద్య ఆరోగ్య శాఖ ఆరా
శింగనమల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఇన్‌చార్జ్ ఎస్‌వో
ఆసుపత్రిలో అడ్మిట్ అయిన 25 మంది విద్యార్థులు డిశ్చార్జ్
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆందోళన

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

శింగనమల కేజీబీవీలో రెండో సారి ఫుడ్ పాయిజన్ అయిన ఘటనపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. విద్య, వైద్య ఆరోగ్య శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులు విచారణ చేపట్టారు. శింగనమల కేజీబీవీలో ఈనెల 23వ తేదీ సాయంత్రం విద్యార్థినులు అస్వస్థతకు గురై య్యారు. మజ్జిగలో బల్లి ఉండటంతో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో 25 మంది విద్యార్థినులు కడుపు నొప్పి, వాంతులతో బాధపడుతుంటే వెంటనే సిబ్బంది స్థానిక పిహెచ్‌సిలో అడ్మిట్ చేశారు. ఏడు మంది పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని రాత్రే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి బాగా ఉండటంతో వారందరిని శనివారం మధ్యాహ్నమే డిశ్చార్జ్ చేశారు. ఉదయమే అనంతపురం డిప్యూటీ డీఈవో మీనాక్షి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యులతో కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులను వారి తల్లిదండ్రులు ఊర్లకు తీసుకెళ్ళారు. ప్రస్తుతం కేజీబీవీలో ఇంటర్ విద్యార్థినులు మాత్రమే వున్నారు. ఇదే కేజీబీవీలో 20 రోజుల వ్యవధిలోనే రెండు సార్లు ఫుడ్ పాయిజన్ జరగడంతో ఈ ఘటనను ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణించారు.

ఘటనపై విచారణ :

శింగనమల కేజీబీవీలో రెండో సారి ఫుడ్ పాయిజన్ జరగడంతో ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. అందులో భాగంగా శనివారం జీసీడీవో (స్కూల్ అసిస్టెంట్), అసిస్టెంట్ ఏఎంవో మాధవరెడ్డి, ఎంఈవో నరసింహరాజు, ఎంపిడివో, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు కేజీబీవీకి వెళ్ళి విచారణ చేపట్టారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు మజ్జిగ శ్యాంపిల్స్ తీసుకున్నట్లు సమాచారం. జీసీడీవో (స్కూల్ అసిస్టెంట్), అసిస్టెంట్ ఏఎంవో ఘటనపై పూర్తి విచారణ చేశారు.

ఘటనపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు :

శింగనమల కేజీబీవీలో ఇదే నెలలో రెండు సార్లు ఫుడ్ పాయిజన్ జరగడంతో ఇన్‌చార్జ్ ఎస్‌వో ఝాన్సీ ఘటనపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈనెల 2వ తేదీ, 23వ తేదీ ఏమి జరిగిందో దానినే ఫిర్యాదులో పొందుపరిచినట్లు తెలిసింది.

మాజీ ఉద్యోగులపై అనుమానం?:

ఈనెల 2న శింగనమల కేజీబీవీలో మొదటి సారి ఫుడ్ పాయిజన్ అయిన ఘటనలో అప్పటి ఎస్‌వో ఏఎన్ఎం, ఇద్దరు వంట మనుషులను ఉన్నతాధికారులు విధుల నుంచి పూర్తిగా తొలగిం చారు. ఉద్యోగం పోయిన తర్వాత మాజీ ఎస్‌వో ఇటీవల కేజీబీవీకి వెళ్ళి మీరంతా ఎలా పనిచే స్తారో చూస్తాను అని శపథం చేసినట్లు అక్కడ పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు చెబుతున్నారు. అంతే కాకుండా మజ్జిగలో పడిన బల్లికి తోక లేదని, దానిని గాయం కూడా అయింద ని, దీనిని బట్టి చూస్తే ఎవరో కావాలనే ఆ బల్లిని చంపి మజ్జిగలో వేశారని, అలా ఎవరు చేశారన్నది పోలీసు విచారణలో తెలియాల్సి వుంది.

విద్యార్థి సంఘాల ఆందోళన :

కేజీబీవీల పర్యవేక్షణను గాలికి వదిలేసిన జీసీడీవోపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యచంద్ర యాదవ్, జిల్లా అధ్యక్షులు పరమేష్, ఎంఆర్‌పిఎస్ నాయకులు చిన్న ఆంజినేయులు, బీసీ సురేష్ తదితరులు కలిసి అనంతపురం పట్టణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన చేపట్టారు. కేజీబీవీల పర్యవేక్షణను గాలికి వదిలేసిన జీసీడీవోపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థి సంఘాల నాయకులకు శింగనమల ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం నాయకులు పోలీసులు అరెస్ట్ చేసి టూ టౌన్ పోలీసు స్టేషన్‌కి తరలించారు. అదే విధంగా ఇదే విషయంపైన ఏఐఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆలం, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర, విఎన్ఐ టి.పి.రామన్న, బండారు శంకర్, వడ్డే శివకుమార్, రామాంజి, విజయేంద్రవర్మ, మోహన్, అనిల్ కలిసి టవర్‌క్లాక్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు.

అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శిస్తున్న డీవైఈవో పద్మప్రియ

నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

బాలారిష్టాలు దాటి.. బాట పక్కన చేరి..!

జాతీయ రహదారి పక్కన పేదలకు ఇవ్వనున్న స్థలం

తాడిపత్రి, ప్రభాతవార్త:

నవరత్నాలు..పేదలందరికీ ఇళ్లు పథకం కింద లబ్ధి పొందడానికి యాడికి మండలం రాయలచెరువు లోని నిరుపేదలు బాలారిష్టాలు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని నిరుపేదల నుంచి 118 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారికివ్వనున్న పట్టాలకు సంబంధించిన పత్రాలను రెండేళ్ల కిందటే అధికారులు అందజేశారు. చెరువు సమీపంలో మొదట ఎంపిక చేసిన స్థలానికి ఓ గని యజమాని నుంచి కోర్టు చిక్కులు ఎదురవటంతో 118 మంది ఇళ్లకు గ్రహణం పట్టింది. రెండోసారి ఆదర్శ పాఠశాల సమీపంలో జాతీయ రహదారి పక్కన ఎంపిక చేసిన స్థలానికి ఉన్నతాధికారుల నుంచి ఉలుకు పలుకు లేకుండా పోవడం లబ్ధిదారులకు ఇప్పటివరకు శాపంగా మారింది. రెండో సారి ఎంపిక చేసిన స్థలానికి సంబంధించి స్థానిక రెవెన్యూ అధికారులు దస్త్రాల్లో అందంగా లేఔట్ వేసి 200 మందికి సరిపడా ప్లాట్లకు రూపుదిద్దారు. ఒక్కో లబ్ధిదారునికి 20ః32 కొలతల వంతున 1.5 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. తూట్రాళ్లపల్లికి చెందిన సర్వేనంబరు.103-ఎఫ్‌లోఉన్న18.25 ఎకరాల్లో 5 ఎకరాలను పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి ఎంపికచేశారు. సదరుస్థలం ఈతవనం కావడంతో ఏడబ్ల్యూగా మార్చడానికి అబ్కారీ శాఖ నుంచి ఉన్నతాధికారులు వివరణకోరినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. కల్లుగీత కార్మికులకు అనుమతులు ఇవ్వలేదని సంబంధిత శాఖ నుంచి నివేదిక రాగానే నిరుపేదల సొంతింటి కలకు మార్గం సుగమం అయినట్లేనని క్షేత్రస్థాయి అధికారులు పేర్కొంటున్నారు.

ః 180 మందికి రూ. 2.7 కోట్ల లబ్ధి : నవరత్నాలు పేదలందిరికీ ఇళ్లు పథకం కింద ఎంపిక చేసిన 118 మంది లబ్ధిదారులే కాకుండా అర్హుల జాబితాలో పేర్లు లేకుండా అర్హత కలిగిన మరో 100మందివరకు దరఖాస్తులు సమర్పించుకున్నారు. వీరిలో అర్హత కలిగిన వారు మరో 62 మంది వరకు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ లెక్కన 180 మంది వరకు లబ్ధిదారులు ఉండే అవకాశం ఉందని, వారికి ఒక్కొక్కరికి 1.5 సెంటు వంతున రూ. 1.5 లక్షల ప్రకారం రూ. 2.7 కోట్ల లబ్ధిచేకూరనుందని అధికారులు పేర్కొంటున్నారు. బాలారిష్టాలుదాటి ఆదర్శపాఠశాల సమీపంలోని జాతీయరహదారి పక్కన విలువైన స్థలాలు పొందేఅవకాశం పేదలకు దక్కనుంద ని స్థానికులు పేర్కొంటున్నారు.



అధికారులు అందంగా తీర్చిదిద్దిన్న లేఔట్

చెరువులో జలాలు సమృద్ధి.. వరి నాళ్లలో జమ్ము గడ్డి

వరి నాళ్లలో జమ్ము గడ్డి మొలిసిన దృశ్యం

అనంతపురం టౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

చెరువు నుంచి నారుమల్లు నీటి మడుగులాయే రైతన్నల ఆవేదన చెరువులు నిండి నీటితో కళకలలాడుతుంటే రైతన్న సంతోషంతో ఉప్పొంగి పోయేవాడు చెరువు వాన నీటితో నిండి మరువపారుతుంటే ఊరి జనం అంతా ఉత్సాహంతో చెరువు వద్దకు వెళ్లి పసుపు కుంకుమ చల్లి గంగ పూజ చేసి టెంకాయలు కొట్టి ప్రార్థనలు చేసి ఈ సంవత్సరం వరిమల్లు నాటి వరి ధాన్యం ఇంటికి వస్తుంది, పశువులకు వరిగడ్డి గ్రాసంగా వస్తుందని తమ కుటుంబం పాడితో పంటతో కలకలలాడుతుందని కలలో తెలియాడేవారు.కాల క్రమేనా కరువు కాటకాలతో వానలు రాక చెరువులు నోళ్లు తెరుచుకోగా వరి పొలాలు నెర్రెలు చీలి బీడు భూములుగా దర్శనమిచ్చాయి. కానీ మూడు నాలుగు సంవత్సరాల నుంచి వాతావరణం మారి తుఫానులు వచ్చి తుంగభద్రజలాలు హంద్రీనీవా జలాలు తోడై జిల్లాలోని పెద్ద చెరువులైన అనంతపురం, శింగనమల అటు సత్యసాయి జిల్లాలో అతి పెద్ద చెరువులైన బుక్కపట్నం, ధర్మవరం చెరువులతోపాటు రెండు జిల్లాల్లో చిన్నా పెద్ద చెరువులో నిండి జలకళ సంతరించుకోవడం జరిగి రైతన్నలు సంబరపడ్డారు కానీ తుఫాను ప్రభావాలతో వానలు వర్షపాత స్థాయి జిల్లాలో ఎన్నడూ లేనంతగా కురవడం పాతాళ గంగపైకి ఎగిసిపడి బోర్లలో బావులలో నీరు బాగా ఊబికింది. ఈ దశలో అనంతపురం ధర్మవరం బుక్కపట్నం జిల్లాలోని చెరువులో వరి సాగుకు వీలు లేకుండా చెరవుల కింద నీటి మడుగులు ఏర్పడి జమ్ముగడ్డి మలిచి పెరిగివేలాదిఎకరాలు వరి సాగుకు పనికి రాకుండా పోయాయి. ఈ పరిస్థితి గత రెండు వందల సంవత్సరాలలో ఎప్పుడు జరగలేదని అనంతపురానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న కందుకూరు జంగాలపల్లిచెరువు వద్ద కొళ్లాయిరెడ్డి అనే 85 సంవత్సరాల వృద్ద రైతు మలిచిన వరి పొలాలను చూపిస్తూ తమ తాతగారు సైతం ఈ పరిస్థితి చూడలేదని అప్పుడు చెరువులు నిండితే మేము వరి కోయంబత్తూరు, ఢిల్లీ భోగాల రకాలు వరి సాగు చేసేవారమని వరి ధాన్యంతో తమ ఇల్లు నిండిపోయేవని చెబుతూ వరి నాటే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం శింగనమల, కణేకల్లు ఇప్పుడు జిల్లా నుంచి ఇంకొక జిల్లాగా మారిన సత్యసాయి జిల్లాలో అతిపెద్ద చెరువులైన బుక్కపట్నం, ధర్మవరం చెరువులకింద వేలాది ఎకరాల వరి సాగు జరగడం లేదని ఆయకట్టు బిల్లుగా మారి వరిసాగు తగ్గిపోవడంతో బియ్యం ధరలు రెండు జిల్లాల్లో ఆకాశాన్ని అంటుతోందని 3,500 నుంచి 4వేల వరకు బియ్యం ధర పలుకుతోందని జిల్లాలో తుంగభద్ర కెనాల్ కింద వరి పంట సాగు తగ్గిపోయి ప్రజల ప్రధాన ఆహార పంట వరి లేక బియ్యం ధరలు సామాన్యుడు అందుకోలేక ప్రభుత్వం చౌకధరంలోని బియ్యం రూపాయికి వచ్చిన తినడారికి అంత బాగా లేదని, సన్న బియ్యం ధర ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులుపడుతూన్నరు. అటు తెలంగాణలో చెరువులను గోదావరి జలాలతో నింపి వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే రికార్డు స్థాయి దిగుబడి సాధజంచి వరి వెలుగుల వచ్చి తెలంగాణ రైతులు వారి వరి ధాన్యం అమ్ముకోలేక ఇబ్బందులు పడుతుంటే అనంతపురం,సత్యసాయి జిల్లాల్లో చెరువుల కింద వరి సాగు తగ్గిపోవడం అటు రైతన్నలు, ఇటు సామాన్యప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనుక కరువు జిల్లాలో అనంతపురం సత్యసాయి జిల్లాల్లో వరి సాగుకు వీల్లేని పరిస్థితులు ఉన్నాయని వ్యవసాయ శాఖ సాంకేతికంగా రైతులకు ఈ పరిస్థితులను అధిగమించేలా సమాయత్త పరిచే విధంగా పనిచేసే జిల్లాలో వరి సాగు పడిపోకుండా పరిస్థితులను అధిగమించే విధంగా రైతులకు తోడ్పడి జిల్లాలో బియ్యం ధరలు పెరగకుండా వరి ధాన్యం జిల్లాటల పండించే విధంగా రైతులను మళ్లించాలని వ్యవసాయానికి అనుబంధంగా పశువులకు పశుగ్రాసం లభించేలా వరి సాగుకు తోడ్పడి బియ్యం ధరలు పెరగకుండా అటు రైతులకు పాడి పరిశ్రమ అభివృద్ధి అనుబంధంగా వ్యవసాయానికి తోడ్పాటు జరిగి రైతుల జీవన ప్రమాణాలు మరింత మెరుగయ్యే అవకాశం ఉంటుందని రైతులు ప్రజలు భావిస్తున్నారు.

కౌలు రైతులను అక్కున చేర్చుకున్నాం.. అన్నదాతలను ఆదుకుంటాం

రైతులతో మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

- వ్యవసాయాన్ని పండగ చేస్తాం - రైతాంగాన్ని నట్టేట ముంచిన వైసీపీ ప్రభుత్వం - రైతు మోస కేంద్రాలుగా ఆర్‌బికెలు - గిట్టుబాటు ధర కల్పించలేని ముఖ్యమంత్రి జగన్ అసమర్థత
- నారాయణపురంలో జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ రైతులతో ముఖాముఖి

అనంతపురం అర్బన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

అప్పుల ఊబిలో కూరుకపోయి.. దిక్కుతోచని స్థితిలో బలవన్మరణాలకు పాల్పడిన కవులు రైతులను అక్కున చేర్చుకున్న జనసేన అధినేత పవన్ కళాయణ్, అన్నదాతలను ఆదుకుని వ్యవసాయాన్నిపండుగ చేస్తారనిజనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకుని జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పిలుపు మేరకు నారాయణపురం పంచాయితీలో టిసి వరుణ్ ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించారు. చీని తోట, కంది చేను, వరిమడి, మిరప టమోటా పోలాలను సందర్శించి, మిగతా 3 లో

02ATP27_02ATP27.qxd 24-12-2022 PM 10:24 Page 1

క్రిస్మస్‌కు ముస్తాబైన చర్చిలు

ముస్తాబైన చర్చిలు

బొమ్మనహాళ్, డిసెంబర్ 24 ప్రభాతవార్త : మండల పరిధిలోని దేవగిరి, బొమ్మనహాళ్, ఉద్దేహాళ్, ఉంతకల్లు, శ్రీరంగపురం, గోవిందవాడ, సింగేపల్లి, దర్గాహొన్నూరు, శ్రీధరఘట్ట, కొనగనహాల్లి గ్రామాల్లో క్రిస్మస్ సందర్భంగా చర్చిలు అందంగా ముస్తాబైనట్లు క్రైస్తవ సోదరులు తెలిపారు. వారు మాట్లాడుతూ.. శనివారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆదివారం ఉదయం క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిలకు రంగురంగు విద్యుత్ బల్బులతో అలంకరించినట్లు వారు తెలిపారు.

నిధులు లేని గ్రామపంచాయతీలు-నవరత్నాలకు మంగళం పాడుతున్న ప్రభుత్వం

-పెన్షన్, రేషన్‌కార్డులు తొలగించాలని ఆదేశాలు

-భట్టువానిపల్లిలో ఇదేం ఖర్మ కార్యక్రమంలో టిడిపి నాయకులు

భట్టువానిపల్లిలో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం – ప్రభాతవార్త : దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే గ్రామాలే పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతందని మహాత్ముడు అనాడే చెప్పారని, అయితే నేటి ప్రభుత్వం గ్రామ పంచాయతీల నిధులు మళ్లించి, సర్పంచుల వ్యవస్థను, గ్రామ సచివాలయాలను నిర్వీర్యం చేసిందని తెలుగుదేశం పార్టీ నాయకులు అరోపించారు, శనివారం మండల పరిధిలోని భట్టువానిపల్లిలో మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు అధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరిలు, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జునలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇదేం ఖర్మ బ్యానర్లు, ప్లేకార్డులు చేతబట్టి ప్రదర్శన నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ గ్రామపంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిదులు కూడా రాష్ట్ర ప్రభుత్వం కాజేయడంతో గ్రామాల్లో అభివృద్ధి ముందుకు సాగడం లేదని, సర్పంచులు ఉత్సవ విగ్రహాల్లాగా ఉన్నారని, ఏ గ్రామం చూసినా సరైన రోడ్డు లేదని, డ్రైనేజీ కాలువలు, వీధిదీపాలు లేవన్నారు. నవరత్నాల పథకాలంటూ గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో సంక్షేమ పథకాలకు మంగళం పాడేందుకు ప్రభుత్వం సిద్ధమౌతోందని, రానున్న ఎన్నికల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధమౌతున్నారని అన్నారు.. అందుకే తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు వెంకటేశులు, పట్టణ కన్వీనర్ శర్మన్‌వలి, రామాంజనేయులు, కొల్లాపురి, దండా వెంకటేశులు, శ్రీనివాసరెడ్డి, గోవిందరెడ్డి, మల్లిపల్లి నారాయణ,సత్తి,సాయినాథ్,షామీర్, మునీర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే భూమి కేటాయించిన రైతులను ఆదుకోండి

-జాయింట్ కలెక్టర్ చైతన్యకుమార్‌కు విన్నవించిన గోరంట్ల మండల రైతులు

జాయింట్ కలెక్టర్ ఎదుట ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

గోరంట్ల, డిసెంబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని గౌనివారిపల్లి పొలంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణానికి రైతుల నుండి ప్రభుత్వం భూమి కొనుగోలు చేస్తున్నారని మాకు గిట్టని నష్టపరిహారం అందిస్తామని అధికారులు తెలపడంతో శనివారం సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంతకుమార్ మరియు జాయింట్ కలెక్టర్ చైతన్యకుమార్‌లను కలిసి తమకు న్యాయం చేయాలని తమ పొలాలు హైవేకు వెళితే వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు ఆధారం కోల్పోతారని తమకు ప్రైవేటు ధర ప్రకారం ఒక్క ఎకరాకు కోటికిపైగా ధర వుందని ప్రైవేటు ధర ప్రకారం 70 శాతంతో నష్టపరిహారం అందించాలని వినతిపత్రం అందచేస్తూ పండ్ల తోటలు మంచి సాగుభూమిలో బోర్లు వేసి పంటలు పండించే భూములను దృష్టిలో వుంచుకుని నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వ ధర ప్రకారం మూడు సంవత్సరాల రిజిస్ట్రేషన్ ఆధారంగా ఇస్తే తాము పూర్తిగా నష్టపోతామని వాపోయారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తమ చేతిలో ఏమి లేదని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన గ్రీన్ ఫీల్డ్ హైవే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధంలేదని నష్టపరిహారం ప్రకటించిన తరువాత భూమిలోకి వస్తామని అనడంతో రైతులు జాయింట్ కలెక్టర్ వద్ద ఆందోళన వ్యక్తం చేస్తూ తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని రైతులు జాయింట్ కలెక్టర్ వద్ద వాపోయారు. తమకు సరైన నష్టపరిహారం ప్రకటించాలని లేనిపక్షంలో మాకు ఆత్మహత్య శరణ్యమంటూ రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మురళిరెడ్డి, జీనంవాండ్లపల్లి శ్రీనివాసులు, లక్ష్మినారాయ ణ, శివప ్ప, రంగప్ప, శ్రీనివాసులు, ఉత్తమ్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, పులేరురంగప్ప,మల్లెలచలపతి, తదితర రైతులు పాల్గొన్నారు.

పేద ప్రజలు సురక్షితంగా ఉండాలనే గరీబ్‌కళ్యాణ్ యోజన పథకం

-బిజెపి పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ జిఎం శేఖర్

జిఎం శేఖర్

గోరంట్ల, డిసెంబర్ 24 ప్రభాతవార్త : భారత ప్రధాని నరేంద్రమోడి గరీబ్ కళ్యాణ్‌యోజన పథకం కింద 2023 డిసెంబర్ వరకు దేశవ్యాప్తంగా గోధుమలు, బియ్యం ఉచితంగా 18.35 కోట్ల మంది నిరుపేదలకు అందించాలని నిన్న జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు, కేంద్ర సెన్సార్‌బోర్డు మెంబర్, బిజెపి ఇన్‌చార్జ్ బోర్డు సభ్యులు, బిజెపి పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ జిఎం శేఖర్ హర్షం వ్య క్తం చేశారు. అంతేకాకుండా ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని అత్యున్నత స్థానంలో నిలిపిన ఘనత మన ప్రధానమంత్రి నరేంద్రమోడికి దక్కిందన్నారు. అదేవిధంగా దేశంలో వున్న నిరుపేదలు అందరూ సురక్షితంగా వుండాలని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నారాయణ పాఠశాలలో క్రిస్మస్ సంబరాలు

కొత్తచెరువు, డిసెంబర్ 24, ప్రభాతవార్త :

స్థానిక నారాయణ పాఠశాల నందు యాజమాణ్యం, విద్యార్థులు క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతాక్లాజ్ వేషధారణతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులు పండుగ యొక్క ప్రాముఖతను, జీసస్ జీవిత ఘట్టాలను అద్భుతమైన నాటకాల ద్వారా ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం రమేష్ బాబు, పాఠశాల యాజమాన్యం, రీజనల్ ఇన్‌చార్జ్ గురుప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, డీన్ సలీంబాషా, వైస్ ప్రిన్సిపాల్ కావ్య, పల్లవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాడు - నేడు పనులకు భూమిపూజ

భూమిపూజ చేస్తున్న చైర్‌పర్సన్

హిందూపురం టౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త : పట్టణంలోని 28వవార్డు కోటలోని శ్రీరాములు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం హిందూపురం మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ నాడు – నేడు పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. నాడు – నేడు ద్వారా మంజూరైన 16 లక్షల నిధులతో మరుగుదొడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నామని పాఠశాల హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు, ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలంలో రూ.7 లక్షల ఆదాయం

వేలం నిర్వహిస్తున్న అధికారులు

హిందూపురం టౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త : హిందూపురం సెబ్ పోలీసుస్టేషన్‌లో శనివారం నిర్వహిం చిన వేలంలో ప్రభు త్వానికి జిఎస్‌టితో కలిపి 7,20,862 రూపాయల ఆదాయం సమకూరినట్లు సెబ్ సిఐ లక్ష్మీదుర్గయ్య తెలిపారు. అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన 46 వాహనాలకు సెబ్ సూపరింటెం డెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

వైకాపా ప్రజావ్యతిరేక ప్రభుత్వం

ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న టిడిపి నాయకులు

హిందూపురం టౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త : వైకాపా ప్రజావ్యతిరేక ప్రభుత్వమని టిడిపి నాయకులు ఆరోపించారు. శనివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో బ్లాగంగా హిందూపురం మున్సిపాలిటీ 1వవార్డు కొల్లకుంటలో టిడిపి నాయకులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలు, నిత్యావసరవస్తువుల ధరలు, తదితర ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు కొల్లకుంట అంజనప్ప, చంద్రమోహన్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధరలేక టమోటా రైతు కుదేలు..!

-గణనీయంగా తగ్గిన ధరతో లబోదిబోమంటున్న రైతులు

-బహిరంగ మార్కెట్‌లో టమోటా ధర కిలో కేవలం 5 రూపాయలే

-రైతుల నుండి 30కేజీల బాక్సును రూ.50కే కొంటున్న వ్యాపారులు

ధర గణనీయంగా పడిపోయిన టమోటా

ఉరవకొండ, డిసెంబర్ 24 ప్రభాతవార్త : టమోటా ధర ఒక్కసారిగా పతనం కావడంతో రైతులు కుదేలవుతున్నారు. టమోటా కిలో ధర నేడు బహిరంగ మార్కెట్‌లో కేవలం 5 రూపాయలు మాత్రమే ఉండగా వినియోగదారులకు లాభం సాగు చేసిన


గిట్టుబాటు ధరలేక పంటను రోడ్డు పక్కన పడేసిన దృశ్యం

రైతు లకు నష్టం అన్న పరిస్థి తులు నెలకొన్నాయి. వేసవి కాలం మే, జూన్ నెలల్లో కిలో టమోటా 100 రూపాయలు వరకు ధర పలికిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే టమోటా సాగు చేస్తే మంచి దిగుబడులు సాధించవచ్చునని అనేక మంది రైతులు బోర్లు, బావులు, కాలువల కింద వందల ఎకరాల్లో టమోటాను సాగు చేయడంతో ఉత్పత్తి పెరిగి ధర అమాంతం పతనమైనట్లు తెలుస్తోంది. రైతుల వద్ద హోల్‌సేల్ వ్యాపారులు 30 కేజీల బాక్సును కేవలం 50 రూపాయలకు కొనగోలు చేసి వాటిని రిటైల్ వ్యాపారులకు కొంత లాభానికి అమ్ముకొని లాభ పడుతున్నారు. ఈ క్రమంలోనే రిటైల్ వ్యాపారులు కిలో టమోటాను డిమాండ్‌ను బట్టి 5 నుంచి 10 రూపాయలకు లేదా 20 రూపాయలకు 3 కిలోల చొప్పున విక్రయిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పంట పెట్టుబడికి పెట్టిన ఖర్చు తిరిగి రావడం అటుంచితే పంట కోసిన కూలీలకు ఇవ్వడానికి కూడా డబ్బులు రావడంలేదని వాపోతున్నారు. హోల్‌సేల్ వ్యాపారులకు అతి తక్కువ ధరకు విక్రయించడానికి మనసురాక పంటను పశువులకు వదిలేస్తున్నామని మరి కొందరు చెబుతున్నారు.

నింబగల్లులో వైభవంగా శ్రీ అయ్యప్పస్వామి గ్రామోత్సవం

-భక్తిశ్రద్ధలతో పడిపూజ, అగ్నిగుండం కార్యక్రమాలు

-వందలాదిగా పాల్గొన్న అయ్యప్ప మాలదారులు

పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప మాలదారులు

ఉరవకొండ, డిసెంబ ర్ 24 ప్రభాతవార్త : మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం పుష్య మాసం పాడ్యమి శనివా రం శ్రీ అయ్యప్పస్వామి గ్రామోత్సవం అంగరం గ వైభవంగా జరిగింది. ఉదయం శ్రీ అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం మాలదారుల ఆధ్వర్యం లో భక్తిశ్రద్ధలతో కొనసాగింది. సాయంత్రం స్వాముల అగ్నిగుండ ప్రవేశం అనంతరం ప్రత్యేకంగా ముస్తాబుచేసిన బంగారు వర్ణ అశ్వరథంలో శోభాయ మానంగా తీర్చిదిద్దిన శ్రీ అయ్యప్పస్వామి ఉత్సవమూర్తిను కొలువుదీర్చి మేళతాళాలు, డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. దారి పొడవునా బాణా సంచా పేల్చుతూ నృత్యాలు, భజనలు చేస్తూ అయ్యప్పను కీర్తించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కోటప్ప, ధను, మురళీ, సురేష్ వందలాది మంది మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

యుగావతారి...కరుణామయి... జీసస్ అవతారి సత్యసాయి

-క్రిస్మస్ వేడుకల ధామం ప్రశాంతి నిలయం

క్రిస్మస్ శోభతో దేశవిదేశీ భక్తులతో కిటకిటలాడుతున్న ప్రశాంతి నిలయం

పుట్టపర్తి, డిసెంబర్ 24, ప్రభాతవార్త : కరుణామయుడు జీసస్...యుగవతారుడు సత్యసాయి భక్తకోటి పులకించింది. పుట్టపర్తి ప్రశాంతి నిలయం భగవాన్ సత్యసాయి బాబా సన్నిధిలో విశ్వమానవాళి క్రిస్మస్ వేడుకలకు వేదికైంది. ప్రేమకు ప్రతిరూపం జీసస్ క్రీస్తూ... శాంతికి రూపం భగవాన్ సత్యసాయి బాబా అని ఇతివృత్తాంతంతో కూడిన ఆధ్యాత్మిక సాంస్కృతిక సంగీత బానిలలో ఒక్కానించారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయం.. .సత్యసాయిమహాసమాధి సన్నిధి...సాయికుల్వంత్ సభామందిరం ఇహలోక స్వర్గాన్ని తలపించేలా దేదీప్యమానంగా అలంకరించబడింది. విశ్వమానవాళి సౌభ్రాతృత్వం, భిన్నత్వంలో ఏకత్వం ప్రతిబింభిస్తుంది. పవిత్ర క్రిస్మస్ వేడుకలకు ప్రశాంతి నిలయం వేదికైంది. ప్రపంచ నలుమూలల నుండి వివిధ దేశాలకు చెందిన భక్తజనం తమ ఆరాధ్యదైవం సత్యసాయి సన్నిధిలో క్రిస్మస్ వేడుకలను జరుపుకునేందుకు విచ్చేశారు. సత్యసాయి ఓ అవతారం దాల్చే యుగావాతారిసత్యసాయి అని అవతార విశిష్టతను చాటిచెప్పారు. వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో సాయి సన్నిధి భక్తకోటి పులకించింది. శనివారం సాయంత్రం జర్మనీకి చెందిన అంతర్జాతీయ శ్రీసత్యసాయి సేవా సంస్థల ప్రతినిధి ఎంజాలికా హోలార్ ప్రసంగించారు. భగవాన్ సత్యసాయి జీసస్ అవతారవిశిష్టతలను సభికులకు వివరించారు. ఆదివారం నాడు జరగబోయే క్రిస్మస్ వేడుకలకు ప్రశాంతి నిలయం అంగరంగ వైభవంగా తీర్చిదిద్దబడింది. పవిత్ర ఎథెన్స్ నగరాన్ని ప్రతిబింభించేలా ప్రశాంతి నిలయం ఆలరారుతోంది.

ఆర్‌టిసి బస్సు మరమ్మత్తుల నిర్వహణలో అలసత్వం...?

- డ్రైవర్ అప్రమత్తతతో ఇరువురికి తృటిలో తప్పిన ప్రమాదం

గుంతకల్లు, డిసెంబర్ 24 ప్రభాతవార్త : గుంతకల్లు ఆర్‌టిసి బస్టాండ్‌లో ఓ ఆర్‌టిసి బస్సు మరమ్మత్తుల నిర్వహణలో డిపోకు చెందిన మెకానిక్ సిబ్బంది పనితీరులో అలసత్వమో.. లేక నిర్లక్ష్యమో గాని సదరు బస్సు డ్రైవర్ అప్రమత్తత డ్రైవింగ్ విధులతో ఓ ఇరువురి ప్రయాణీకులకు తృటిలో ప్రాణాపాయం తప్పిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. సదరు ప్రమాద సంఘటనకు సంబందించి స్థానికులు తెలిపిన వివరాల మేరకు... ఉరవకొండ డిపోకు చెందిన ఎపి 03 జెడ్ 5215 (తిరుమల) ఆర్‌టిసి బస్సు మధ్యాహ్నం దాదాపు 2:30 గంటల సమయంలో గుంతకల్లు నుండి విడపనకల్లు మీదుగా ఉరవకొండకు బయలుదేరింది. ఈక్రమంలో బస్టాండ్ నుండి బయలుదేరు సమయంలో వెనకకు వెళ్లాల్సిన తరుణంలో ఉన్నఫళంగా వ్యాక్యూమ్ ఫెయిల్యూర్ కావడంతో బ్రేకులు పడకపోగా వెనుకకు తరలుతున్న సమయంలో ఆ ప్రాంతంలో పలువురు ప్రయాణీకులు బాహిర్భూమికి వెళ్లి వస్తుండగా అటుగా ఓ ఇద్దరు ప్రయాణీకులు బస్సు ప్రమాదంలో చిక్కుకోబోయారు. అటు డ్రైవర్ అప్రమత్తతతో కూడిన డ్రైవింగ్, ఇటు సదరు ప్రయాణీకులు సకాలంలో పక్కకు తొలగడంతో తృటిలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందడంతో స్థానికంగా ఊపిరి పీల్చుకోల్పోవడం గమనార్హం. ఇదిలా ఉండగా గుంతకల్లు డిపోకు చెందిన పలు ఆర్టీసి బస్సులతో పాటు ఉరవకొండ డిపోకు చెందిన పలు ఆర్టీసి బస్సు వాహనాలు కాలం చెల్లినవి ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. కాగా గతంలో గుంతకల్లు డిపోకు చెందిన నాడు దాదాపు 69 బస్సులుండగా ప్రస్తుతం 52బస్సులు మాత్రమే సర్వీసుగా చెలామణిగా ఉండగా ప్రస్తుతం కాలంచెల్లినవంటూ 6బస్సులు డిపోకే పరిమితం చేస్తూ కేవలం 39 సర్వీసులతో వాహనాలు రోడ్డెక్కించినట్లు వైనం ఉంది. దీంతో పాటు సుదూర ప్రాంతాలకు సైతం ఆయా బస్సులతో ప్రయాణాలలో అటు డ్రైవర్ సిబ్బంది విధుల పట్ల, ఇటు ప్రయాణీకుల భద్రతలుగా సకాలంలో గమ్యస్థానాల చేరిక పట్ల ఓ గండంలా గడిచిన తీరులో అరకొరగా నాణ్యతారాహిత్యమైన బస్సులను రోడ్డెక్కించిన ప్రమాదాల సంఘటనల తీరుగా విమర్శలు లేకపోలేదు. సదరు ప్రమాదాల సంఘటనల పట్ల అలసత్వమా... లేక నిర్లక్ష్యమా.. అన్న తీరుగా ఆర్టీసి యాజమాన్యం భాధ్యతల తీరుందన్న ఆరోపణలుండటం గమనార్హం. కాగా సదరు వాహనాల లోపాలపై ఆర్‌టిసి సిబ్బంది సంబందిత అధికారుల వద్ద మొరపెట్టుకుని ప్రశ్నిస్తే వారి పట్ల విచక్షణ కోల్పోతూ అధికారదర్పంగా బహిరంగంగానే బూతుల తిట్ల పురాణంతో పాటు పలు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఏదిఏమైనా సకాలంలో గమ్యస్థానాల చేరికలో ప్రయాణాల, ప్రమాదాల నివారణ పట్ల, ప్రయాణీకుల, డ్రైవర్ సిబ్బంది పట్ల ప్రాణాపాయాలతో పాటు వారి ఆరోగ్య రక్షణ చర్యలపై ప్రత్యేక చొరవ తీసుకుని ప్రాణ రక్షణ భద్రతగా ఆయా ప్రయాణపు బస్సు వాహనాల నాణ్యత పట్ల చిత్తశుద్ధితో కూడిన పరిపాలన దక్షతగా రవాణాశాఖ ఉన్నతాధికారులు వ్యవహరిస్తూ కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రయాణీకులు డిమాండ్ చేస్తున్నారు.

హక్కులను తెలుసుకొని అప్రమత్తంగా వ్యవహరించండి

-వినియోగదారుల చట్టంపై అవగాహనలో విశ్రాంత ప్రిన్సిపాల్ డా॥పి.రాధాక్రిష్ణ

కార్యక్రమంలో మాట్లాడుతున్న బళ్లారి ప్రభుత్వ కామర్స్, మేనేజ్‌మెంట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డా॥పి.రాధాక్రిష్ణ

ఉరవకొండ, డిసెంబర్ 24 ప్రభాతవార్త : వినియోగదారులు హక్కులను తెలుసుకొని మోసాలకు గురి కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని బళ్లారి ప్రభుత్వ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డా॥పి.రాధాక్రిష్ణ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల వాణిజ్య, అర్థశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా॥కె.చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన వినియోగదారుల హక్కుల చట్టంపై అవగాహన కార్యక్రమం జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా॥పి.రాధాక్రిష్ణ మాట్లాడుతూ వినియోదారులను అమ్మకందారులు ఏవిధంగా మోసం చేసే అవకాశాలు ఉన్నాయో తెలియజేస్తూ వినియోగదారుల చట్టం 1986 ద్వారా కల్పించబడిన హక్కులు, వాటిని పర్యవేక్షించడానికి చట్టం ద్వారా ఏర్పాటు చేయబడిన వినియోగదారుల ఫోరమ్ గూర్చి సవివరించారు. నూతన వినియోగదారుల చట్టం 2019 వినియోగదారులకు కల్పించిన అదనపు హక్కులను తెలియజేశారు. ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా॥కె.చంద్రశేఖర్‌రెడ్డి చట్టాల గూర్చి అవగాహన పెంచుకొని తెలివైన వినియోదారులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్.ఎ.అల్తాఫ్, డా॥హెచ్.శివశంకర్, డా॥కె.హనుమంతరెడ్డి, డా॥కె.యం.రాజేష్, డా॥కె.సుధాకర్, డా॥బి.వెంకటరాముడు, బి.రామాంజినేయులు, యు.నీ తారావ్ గంగుప్త డి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

శ్రీ నెట్టికంటుని సేవలో స్టేట్ ఇన్వర్మేషన్ కమీషనర్ (ఆర్‌టిఐ) కుటుంబం

శ్రీవారి సేవలో స్టేట్ ఇన్వర్మేషన్ కమీషనర్ (ఆర్‌టిఐ) కాకర్ల చెన్నారెడ్డి దంపతులు, తనయుడు.

గుంతకల్లు, డిసెంబర్ 24 ప్రభాతవార్త ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో శ్రీవారిని శనివారం స్టేట్ ఇన్వర్మేషన్ కమీషనర్ (ఆర్‌టిఐ) కాకర్ల చెన్నారెడ్డి దంపతులు, తనయుడు తదితరులు దర్శించుకున్నారు. వారి రాకను పురస్కరించుకుని ఆలయ అధికారులు పర్యవేక్షణలో ఆలయ వేదపండితులు, అర్చక బృందం సంయుక్తంగా దేవస్థానం సాంప్రదాయపద్ధతిన పూర్ణకుంభంతో స్వాగతించారు. తదుపరి ఆ దంపతుల కుటుంబ సభ్యులకు శ్రీవారి మూలవరుల దర్శనభాగ్యం కల్పించి వారి వంశ గోత్రనామముల పేరిట శ్రీవారికి కుంకుమార్చనలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈక్రమంలోనే వారికి ఆలయంలో వేదమంత్రోత్సారణతో శ్రీవారి ఆశీర్వచనములతో పాటు తీర్థ ప్రసాదములను అందించి శ్రీవారి శేషవస్త్రములతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయం ఆర్‌డిఓ జె.రవీంద్ర, తహశీల్దార్ బి.రాములతో పాటు రెవెన్యూ ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశేష అలంకరణలో నేత్రానందకరంగా శ్రీ నెట్టికంటుడు

- సాయంత్రం శ్రీవారి ఆలయ ప్రాకారోత్సవం

శ్రీ నెట్టికంటుని దేవాలయంలో శ్రీవారి ఆలయ ప్రాకారోత్సవ దృశ్యం.

గుంతకల్లు, డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో శనివారంను పురస్కరించుకుని ఉదయం శ్రీవారిని ప్రత్యేక పూజల నిర్వహణతో భక్తాదులు నేత్రానందకరంగా దర్శించుకున్నారు. అలాగే రాత్రి 7గంటలకు విశేష పుష్పములతో అలంకరించిన ప్రత్యేక పల్లకిపై శ్రీవారి ఉత్సవమూర్తిని ఉపస్థితింపచేసి విశేష పూజలతో భక్తుల సందడిగా ఆలయం నుండి దేవస్థాన ం ప్రాంగణంలో శ్రీవారి ప్రాకారోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీవారికి అతిప్రీతికరమైన వారములలో శనివారం ఒకటి ప్రతీతి కాగా దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో ఉదయం యధాప్రకారం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో శ్రీవారి మూలవరులను ఆలయ సాంప్రదాయ పద్ధతిన విశేష అభిషేకాల అనంతరం స్వర్ణ వజ్రాభరణ కిరీట కవచ ధారణలతో పాటు వివిద రకముల పుష్పములతో అలంకరణ గావించి సుందరంగా తీర్చిదిద్ది వైధికంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిద ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తాదులు సదరు కార్యక్రమంలో పాల్గొని తమతమ మ్రొక్కులను తీర్చుకున్నారు.

శ్రీసత్యసాయి జిల్లాలో 2,983 కొత్తరేషన్ కార్డులు మంజూరు

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించి 2,983 కొత్తరేషన్ కార్డులు/కుటుంబ విభజన కార్డులు మంజూరయ్యాయని జాయింట్ కలెక్టర్ టి.ఎస్‌చేతన్ ఒక ప్రకటనలో తెలిపారు. సదరు రేషన్ కార్డులను కార్డుదారులు సంబంధిత విఆర్‌ఓ/గ్రామ వాలంటీర్‌లను సంప్రదించి ఆదివారం సాయంత్రంలోగా అథెంటికేషన్ వేసి తీసుకోవాలన్నారు. అలా తీసుకునేటప్పుడు మాత్రమే జనవరి నెలకు సంబంధించిన నిత్యవసర సరుకుల కేటాయింపు జరుగుతందన్నారు. కావున సంబంధిత విఆర్‌ఓ/గ్రామ వాలంటీర్‌లు కొత్తరేషన

03ATP24_03ATP24.qxd 24-12-2022 PM 11:21 Page 1

సర్వాంగ సుందరంగా మారిన పి.యాలేరు

- పడమటి యాలేరు ఘన చరిత్ర,విద్యుత్‌దీపాలతో ముస్తాబైన చర్చ్

- వైభవంగా క్రిసమస్ వేడుకలు,సర్వసుందరంగా తయారైన పి.యాలేరు

ఆత్మకూరు డిసెంబర్ 24 ప్రభాతవార్త

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది జరుపుకునే పండుగ క్రీస్మస్,ప్రతియేటా డిసెంబర్ 25వ తేదిన క్రీస్తు జన్మదినాన్ని క్రైస్తవులు ఘనంగా క్రిస్మస్ పండుగను జరుపుకుంటారు.క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని చర్చిలను రంగురం గుల విద్యుత్ దీపాలతో ముస్తుబు చేశారు. పి.యాలేరు గ్రామం అనంతపురం జిల్లాలో,కర్నూలు మేత్రాసన పరిధిలోని ఆత్మకూరు మండల కేంద్రానికి సమీపాన కలదు.18వ శాతాబ్దంలో క్రైస్తవం కాలూనిన తొలి రోజుల్లో క్రైస్తవ గ్రామంగా విరాజిల్లుతున్న మదిగుబ్బ గ్రామానికి చెందిన ఒక క్రైస్తవ భూస్వామి ప్రభావం వల్ల ఈ గ్రామంలోని అమృతప్ప అనే రెడ్డి కులస్తుడు క్రైస్తవ మతం స్వీకరించి నట్లు 1872 నాటి బళ్ళారి జిల్లా మానువల్ తెలియచేస్తు న్నది.ముద్గల్‌లోని ప్రాచీన వ్రాత ప్రతుల ఆధారం ప్రకారం కార్మలైట్లు వెళ్ళి పోయాక విచారణ బాధ్యతలను ఫా,రాజేంద్ర నిర్వహిస్తూ ఉండగా 1784లో అధికానందస్వామి (జ్వాకిమ్ డిసౌజా) అనే గురువు ముద్గల్‌కు వచ్చారు.ఆయన బళ్ళారి, పి.యాలేరు, గుత్తి,చింతకుంట, ప్రొద్దుటూరు పట్టణాలలో మొట్టమెదట జ్ఞానస్నానాలిచ్చారు.ఆ పట్టణాలల్లో దేవాలయాలను నిర్మించారు.

అప్పుడు 300 మంది క్రైస్తవులున్నారు.ఇక్కడ ఉన్న ఉపదేశికి తన జీవనోపాదిలో సగం వికార్ అపోస్తలేట్ ఇస్తుంది.మిగిలిన సగం ఎప్పుడో 60 సంవత్సరాల క్రితం "అదికప్ప" అనే క్రైస్తవుడు దానమిచ్చిన భూమి మీద వచ్చే అదాయంతో గడుస్తోంది.1870లో ఈ గ్రామంలో మరియమాత పేరున దేవాలయాన్ని నిర్మించారు.1862 నాటి మద్రాసు మేత్రాసన లెక్కల ప్రకారం ఆనా టి పడమటి యాలేరు గ్రామక్రైస్తవుల సంఖ్య 186 మంది కలరు. 1950లో ఈ గ్రామ దేవాలయానికి పొన్నపాటి అతికిరెడ్డి 1-50 ఎకరం భూమిని దానం చేశారు.1901లో పడమటి యాలేరు రెవిన్యూ గ్రామ జనా భా 1786 అందులో క్రైస్తవులు 135 మంది,1911లో గ్రామజనాభా 1683 మంది కాగా క్రైస్తవులు 150 మంది,1921లో 1683 అందులో 142 మంది క్రైస్తవులు ఉన్నారు.ఆ కాలంలో కలరా రావటంతో అనేక మంది మరణిం చారు.1978లో ఈ గురు మండలం (గురుమండలం అనగా పి.యాలేరు, వై.కొత్తపల్లి,కొట్టాల,ఆత్మకూరు గ్రామాలును కలిపి గురుమండలని పిలుస్తారు) క్రైస్తవ జనాభా 639 మంది,యన్నం,పొన్నపాటి, గొంగటి,శనివారపు, మున్నగువారు క్రైస్తవ రెడ్లు,మరికొంత మంది రెడ్లు హిందువులగా జీవించడం గమనార్హం.2000 నాటికి కర్నూ లు మేత్రాసన డైరెక్టరీ ప్రకారం పి.యాలేరు గురుమండలం పరిధిలో 673 మంది క్రైస్తవున్నారు.ప్రస్తుతం పి.యాలేరులో యన్నం, పాలగిరి, పొన్నపాటి, ఏరువ, గుండ్రెడ్డి,మున్నగు ఇంటి పేర్లుగల 60 రెడ్లు కుటుంబాలు వారు క్రైస్తవులుగా ఉన్నారు.యన్నం,పొన్నపాటి ఇంటిపేరు గల రెడ్డి కుటుంబీ కులు పెద్దరికట్ల నుంచి,ఏరువ వారు కౌలూరు నుంచి వలస వచ్చారు.కనుక వీరంతా తొలినాటి క్రైస్తవ వంశీయులని చెప్పవచ్చు. దాదాపు 100 సంవత్సరాల క్రితం ఉడు ముల ఇంటి పేరు గత రెడ్డి కుటుంబీకులు కూడా ఉన్నా రు.కానీ ప్రస్తు తం ఉడుముల ఇంటి పేరు గత వారు లేరు.ప్రస్తుతం పి.యా లేరు, వై.కొత్తపల్లి, ఆత్మకూరు, కొట్టాల గ్రామాల గురుమండలంలో దా దాపు 2వేలు మంది క్రైస్తవులు ఉన్నారని క్రైస్తవ గురువు తెలియజేశారు. గ్రామంలో విద్యా గొప్పతనం గుర్తించిన క్రైస్తవ భోధ కులు విద్యాభివృద్ధి కోసం 1950లోనే గ్రామంలో అప్పటి కాలంలో బాల బాలిక కోసం ప్రభుత్వ పాఠశాల ఉన్నా, ఎయిడెడ్ పాఠశాలను ఏర్పాటుచేసి బాలిక చదువు కోసం కృషిచేశారు.దీంతో గ్రామంలో ప్రత్యేక పాఠశాల ఉం డటంతో తల్లిదండ్రులు బాలికలను చదువించుటకు శ్రద్ధ వహించారని గ్రామ ప్రజలు తెలియజేశారు.రాజకీయంగా కూడా దేశంలో పి.యాలేరు గ్రామం చరిత్ర సృష్టించిన ఘనత నెలకుంది.స్వర్గీయ మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరె డ్డిని ఎన్నికల్లో ఓడించిన పి.ఆంథోనిరెడ్డి పి.యాలేరు గ్రామానికి చెంది వా రు.గ్రామంలో కులమత భేదాలు లేకుండా అందురు సమానం అని చాట చెప్పి గ్రామాన్ని తీర్చిదిన ఘనత,ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహన కల్పించి అనేక మందిని ఉద్యోగాల్లో చేర్పించిన ఘనత యంపి ఆంతోనిరెడ్డి దన్నారు.అదే ఒరవడిని గ్రామంలో గల సర్పంచ్ పి.ఆరోగ్యంరెడ్డి, పి.ప్రకాష్‌రెడ్డి, వై,శరత్‌చంద్రారెడ్డి,వై,రాజాశేఖర్‌రెడ్డి వై,అంతోని రెడ్డిని, వై,ఫణీరెడ్డి, అతికిరెడ్డిలు పాటించడం ఘనర్హం.గ్రామంలో గల ప్రజలకు ఏసమస్యలు ఉన్న వాటిని తీర్చుటకు మేము ఉన్నామని అన్ని వేళల్లో ముందు వుంటారని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.గత 20 సంవ త్సరాలుగా గ్రామంలో క్రిస్మస్ పండుగను అన్ని మతాలు వారు కలిసి జరుపుకుంటారు.పండుగ రోజున సాంస్కృతి కార్యాక్రమాలు నిర్వహించడం అనవాయి తీగా వస్తుంది.

క్రిస్మస్ పండుగకు ముస్తాబైన క్యాథిలిక్ చర్చి

భయం వీడితే విజయం మీదే.. దిశ డిఎస్‌పి శ్రీనివాసులు

అనంతపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో

పోటీ పరీక్షల్లో భయం వీడితో విజయం మీదే అని దిశ డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో స్తానిక సాయిగంగా కోచింగ్ సెంటర్‌లో ఎస్సై, కానిస్టేబుల్, డిఎస్పీ అభ్యర్థుల అవగాహన సదస్సు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథగా దిశ డిఎస్పీ శ్రీనివాసులుతోపాటు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోటీ పరీక్షల్లో ఎంత మంది పోటీ పడుతున్నారు. ఎన్ని పోస్టులు ఉన్నాయి, ఇలాంటివి ఆలోచించకుండా ఒక్కపోస్టు ఉన్నా అది నాదే అనేటువంటి విశ్వాసంతో, నమ్మకంతో పోటీ పరీక్షలకు సిద్ధపడాలని అన్నారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ పైన ఎక్కువ దృష్టి సారించాలని అన్నారు. దీని కోసం ప్రత్యేకమైన టువంటి స్టడీ మెటీరియల్ తో పాటు వార్తాపత్రికలు రోజు చదవాలన్నారు. అందుబాటులో ఉన్న గ్రంథాలయాన్ని కూడా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సదస్సును ఏర్పాటు చేసిన డివైఎఫ్ఐకి సాయి గంగా కోచింగ్ సెంటర్ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తరిమెల గిరి, సాయి గంగా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జగదీష్‌తోపాటు అభ్యర్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్పీ శ్రీనివాసులు

ఫుడ్ పాయిజన్ ఘటనపై విద్యార్థి సంఘాల నిరసన

- కెజిబివిల పర్యవేక్షణను గాలికి వదిలేసిన జిసిడిఓని సస్పెండ్ చేయాలి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

శింగనమల కెజిబివిలో రెండో సారి ఫుడ్ పాయిజన్ జరిగిన ఘటనకు బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, కెజిబివిల పర్యవేక్షణను గాలికి వదిలేసిన జిసిడిఓని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం పిడిఎస్ఇ, ఐసా, విఎన్ఐవి ఆధ్వర్యంలో నగరంలోని టవర్‌క్లాక్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం ముందు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పిడిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, ఐసా జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆలాం, విఎన్ఐవి రాష్ట్ర అధ్యక్షులు (ఎమ్మెల్సీ స్వాతంత్ర్య అభ్యర్థి) టిపి రామన్న, టౌన్ అధ్యక్షులు బండారు శంకర్, పిడిఎస్యు ఐటిఐ కళాశాల వడ్డే శివకుమార్, ఐసా కమిటీ సభ్యులు రామాంజి, విఎస్ ఐవి కమిటీ సభ్యులు విజయేంద్ర వర్మ, మోహన్ అనిల్‌లు మాట్లాడుతూ.. శుక్రవారం రాత్రి అనంతపురం జిల్లా శింగనమల కెజిబివిలో మరోసారి ఫుడ్ పాయిజన్ జరిగి 30 మంది విద్యార్థినీలు అనారోగ్యం పాలు కావడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కెజిబివి ఫుడ్ ఏజెన్సీపై క్రిమినల్ కేసు లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

నిరసన తెలియజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

చిన్నారులతో కాసేపు..

చిన్నారులతో మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప

చిన్నారులకు బోర్డుపై వివరిస్తున్న ఎస్పీ

అనంతపురం క్రైం, డిసెంబర్ 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీసు పిల్లల కోసం స్థానిక డిటిసిలో తాత్కాలికంగా నిర్వహిస్తున్న రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్‌ను శాశ్వత భవనాల్లోకి షిఫ్టు చేసి శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ప్రారంభించారు. పోలీసుహెడ్‌క్వార్టర్స్‌లోని పాత సిపిసి (సెంట్రల్ పోలీస్ క్యాంటీన్) భవనాలను పునరనుద్ధరించి శాశ్వతంగా రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్‌కు కేటాయించారు. కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా సకల సౌకర్యాలు, సాధనలతో తరగతి గదులు, చిల్డ్రన్ ల్యాబ్‌లను తీర్చి దిద్దారు. ఈ సందర్భంగా ఎస్పీ స్కూల్ పిల్లతో కాసేపు ముచ్చటించారు. టీచర్ తరహా వ్యవహరించి పిల్లల నుంచి ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, స్పెషల్ బ్రాంచి సిఐ చక్రవర్తి, ఆర్ఎస్ఐలు రాజశేఖర్‌రెడ్డి, ప్రదీప్‌సింగ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, శ్రీనివాసుల నాయుడు, ఆనందబాబు, సరోజ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో క్రిస్మస్ సంబరాలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

స్థానిక కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేస్తూ ఏజిఎం సుబ్బారెడ్డి క్రిస్మస్ సంబరాలకు ఆహ్వానం పలికారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది జరుపుకునే మతపరమైన సాంస్కృతిక పండుగ క్రిస్మస్ అని ప్రపంచ మానవాళి కోసం రక్తాన్ని చిందించిన గొప్ప మహానీయుడు జీసస్ క్రైస్ట్ అని తెలిపారు. చిన్న పిల్లలు వేసిన శాంతా క్లాస్, దేవదూతల వేషధారణలతో పాఠశాల ప్రాంగణం కోలాహలంగా, సందడిగా కనిపించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, పూజ దీన్‌లో రిషిబాల అప్పలనాయుడు, ఏఓ గోపాల్, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీరజ, భారతి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ కరుణ, ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సంబరాలను నిర్వహిస్తున్న దృశ్యం

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యాలు

ఎస్కేయూ, డిసెంబర్ 24 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మెయిన్‌గేట్‌లో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వీనర్ యనమల మహేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మేరీ క్రిస్మస్ వేడుకలు ఘనంగాన ఇర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను విద్యార్థుల సమక్షంలో కట్ చేసి మేరి క్రిస్మస్ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్కే యూనివర్సిటీకి సేవలందిస్తున్న ఎస్కెయు విసికి, రిజిస్ట్రార్, రెక్టార్, టీచింగ్, నాన్ టీచింగ్, స్టాఫ్, విద్యార్థినీ, విద్యార్థులకు, రచయితలకు, పోలీస్‌శాఖ, తపాలా శాఖ, బ్యాంకింగ్ శాఖల వారికి, దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీకి వారిక ఉటుంబ సభ్యలకు, భారత్ జోడో యాత్రికులకు క్రిస్మస్, ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ స్కాలర్‌లు లక్ష్మన్న, రాజామోహన్‌రావు, మారెన్న, ఆంజినేయులు, చక్రధర్, వసీం, ఇంతియాజ్, స్టీఫెన్ , మోజెస్, తిప్పేస్వామి, డేవిడ్, జ్యోతిక, వరలక్ష్మి, బేగం తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్ మీట్‌లో బాలాజీ విద్యా సంస్థల విద్యార్థుల పతకాల పంట

అనంతపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల అథ్లెటిక్ స్పోర్ట్స్ మీట్‌లో శ్రీ బాలాజీ విద్యా సంస్థల వి ద్యార్థులు పతకాల మోత మోగించారు. ఈ మేరకు అనంత పురంలోని ఆర్ట్స్ కళాశాల మైదా నంలో పతకాల ప్రధానో త్సవం లో వారు పతకాలు అందు కున్నారు. అనంతపురంలోని పివికెకె పిజి కళాశాలకు చెందిన బాలసాయి 400 మీటర్స్ పరుగులో బంగారు పతాకం, 1500 మీటర్స్‌లో రజతం సాధించగా, ముదిగుబ్బ ఎస్‌డిఆర్‌ఆర్ కళాశాలకు చెందిన ప్రత్యూష 100 మీటర్స్ 200 మీటర్స్, లాంగ్ జంప్, షాట్ పుట్ విభాగాల్లో నాలుగు బంగారు పతకాలు సాధించింది. కాగా ఈ ప్రధానోత్సవంలో కళాశాల ప్రతినిధులుగా ప్రిన్సిపాల్ డా.వై.మునికృష్ణారెడ్డి, కళశాల ఏఓ ధనుష్, సూపర్‌వైజర్ రమణ హాజరై విద్యార్థులతోపాటు పతకాలు అందుకున్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఎస్‌కె యూని వర్సిటీ స్పోర్ట్స్ కమిటీ సెక్రెటరీ శ్రీనివాస్, బాలాజీ విద్యా సంస్థలు అధినేత డా.ప లెల రఘునాథరెడ్డి, చైర్మన్ పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు అభినందించారు.

పతకాలను చూపుతున్న విద్యార్థులు

తల్లిదండ్రుల ఆశయాలు, కష్టాలు గుర్తు తెచ్చుకుని సాధన చేస్తే ఉద్యోగాలు తథ్యం - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, డిసెంబర్ 24 ప్రభాతవార్త

తల్లిదండ్రుల ఆశయాలు, కష్టాలు గుర్తు తెచ్చుకుని సాధన చేస్తే ఉద్యోగాలు తప్పకుండా సాధించవచ్చని జిలా లెస్పీ పక్కీరప్ప కాగినెల్లి అభిప్రాయ పడ్డారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల పోలీసు పిల్లలు ఎస్సై/కాని స్టేబుళ్ల ఉద్యోగాలలో రాణించేందుకు స్థానిక డిటిసిలో జిల్లా పోలీసు శాఖ సిద్దం చేసిన ఉచి త కోచింగ్ సెంటర్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి ఫ్యాకల్టీతో కోచింగ్ ఇస్తున్నాం బాగా సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఉద్యోగాలు, విజయాలు వాటంతట అవే రావని, నిరం తర శ్రమ, కఠోర సాధనతోనే వస్తాయన్నారు. తాజాగా పోలీసు పిల్లలకు ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించడంతో పోలీసు వర్గాల్లో హర్షం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, స్పెషల్ బ్రాంచి సిఐ చక్రవర్తి, ఆర్ఎస్ఐలు రాజశేఖర్‌రెడ్డి, ప్రదీప్‌సింగ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, శ్రీనివాసుల నాయుడు, ఆనం దబాబు, సరోజ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

యూనివర్సిటీకి దుప్పట్ల వితకఱ

ఎస్కేయూ, డిసెంబర్ 24 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ంలో లైబ్రరీలో విధులు నిర్వ హించి పదవీ విరమణ పొంది నటువంటి రామగంగి రెడ్డి 50 రగ్గులను యూని వర్సిటీకి డొనేట్ చేయడం జరిగింది. అలాగే ఆర్ట్స్ కళా శాల ఫర్ మెన్ ప్రిన్సిపాల్ దివాక ర్‌రెడ్డి, 30 రగ్గులను యూని వర్సిటీకి డొనేట్ చేయడం జరిగింది. ఈయన శ్రీకృష్ణదేవరాయ యూని వర్సిటీ ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణరెడ్డి చేతులు మీదుగా ఆచార్య సదాశివారెడ్డికి అందజే శారు. ఈ దుప్పట్లను బీదవాళ్లకు పంచబ డునని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.వి. లక్ష్మయ్య, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సి పాల్ బాలసుబ్రహ్మణ్యం, బోధన సిబ్బంది, బోధనేతర, పిఆర్ఓ డాక్టర్ రామ్‌గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

దుప్పట్లను అందజేస్తున్న దృశ్యం

ఎస్కేయూనివర్సిటీ ఇంటర్ కొలిజియేట్ క్రికెట్ టోర్నమెంట్

ఎస్కేయూ, డిసెంబర్ 24 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ ఇంటర్ కొలిజియేట్ క్రికెట్‌టోర్నమెంట్ శని వారం ముగిసింది. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశా ల, ఎస్ఎస్ బిఎన్ కళాశాలల మధ్య ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా జరిగింది. ఈ మ్యాచ్‌లో ఎస్ఎస్‌బి ఎన్ కళాశాల జట్టు విజయకేతనం ఎగురవేసింది. ఎస్ఎస్‌బిఎన్ జట్టు కెప్టెన్ ఎంకె దత్తారెడ్డి 56 పరుగులు చేసి, సాధిక్ 3 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర వహించారు. ఈ పోటీలను అద్భుతంగా నిర్వహించినందుకు సెక్రెటరీ స్పోర్ట్స్ బోర్డు డా.ఎంవి శ్రీనివాసన్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల వ్యా యామ అధ్యాపకులు పాల్గొన్నారు.

గెలుపొందిన వారికి బహుమతిని అందజేస్తున్న విసి

గృహ నిర్మాణాలు త్వరగతిన చేపట్టాలన్న ఎంపిడిఓ కొండన్న

ఆత్మకూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త

గృహ దినోత్సవంలో భాగంగా ఆత్మకూరుమండల పరిధిలోని తోపుదుర్తి, రంగంపేట గ్రామాల్లో గల జగనన్న కాలనీలను శనివారం యంపిడిఓ కొం డన్న,హౌసింగ్ ఏఈ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఇల్లు నిర్మా ణం వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. హౌసింగ్‌లో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుం టామని తెలియ జేశారు.ఇళ్ల నిర్మాణా లపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.ఇళ్లు నిర్మాణంకు అవసర మైన సిమెంట్,ఇసుక సక్రమంగా అందుతుందాని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తోపుదుర్తి సర్పంచ్ ఓబుళేసు,ఎంపిటిసి పోతులయ్య, ఈఓఆర్‌డి సత్యబాబు,హౌసింగ్ ఏఈ జమీల్‌భాషా,ఏఈ హరి, పుష్ప, మదన్, రంగంపేట సర్పంచ్ ఉద్దినప్ప,సచివాలయం సిబ్బంది. వాలం టీర్లు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

గెలుపొందిన వారికి బహుమతిని అందజేస్తున్న విసి

చర్చ్‌ల వద్ద పారిశుద్ధ్యంపై దృష్టిసారించండి - మేయర్ వసీం

అనంతపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త

నగరంలోని అన్ని చర్చ్‌ల వద్ద పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని నగర మేయర్ మహ్మద్ వసీం సూచించారు. నగరంలోని అరవింద్ నగర్ సిఎస్ఐ చర్చ్‌ను మేయర్ వసీం అధికా రుల తో కలిసి పరిశీలించారు. క్రిస్మస్ వే డుకలను పురస్కరించుకుని చర్చ్‌ల వద్ద పారిశు ద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ వసీం అధికారులను ఆదేశించారు. క్రిస్మస్ వేడుకలకు పెద్ద ఎత్తున క్రిస్టియన్ సోద రులు హాజరు కానున్నందున పరిసర ప్రాంతాల్లో ముందస్తుగా పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్పోరేట్ కమల్ భూషణ్, నాయకులు సునీల్, ఖాజా, రియాజ్, శీనా, నగర పాలక సంస్థ కార్యదర్శి సంగం శ్రీనివాసులు, ఎంహెచ్ ఓ గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చర్చ్‌ను పరిశీలిస్తున్న మేయర్ వసీం

మాంటిస్సోరిలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

.స్థానిక సంగమేష్ నగర్, గుత్తిరోడ్డులో మాంటిస్సోరి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. వేడుకలను పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణాలను రంగురంగుల బూరలు,నక్షత్రాలు, క్రిస్మస్ చెట్లతో అలంకరించారు. చిన్నారులు శాంతాక్లాజ్, దేవదూతల వేషధారణలతో సందడి చేశారు. క్రీస్తు జనసం, ఆయన ప్రపంచానికి ఇచ్చిన సందేశాలను విద్యా ర్థులు నృత్యాలు, నాటికల ద్వారా ప్రదర్శించారు. పవిత్ర గ్రంథమైన బైబిల్ విశిష్టతను తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపె ట్టారు. వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పాటశాలల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం లోపాఠశాలల కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపాల్ కె.పద్మావతి, ఎ.రమాదేవి, ఉపాధ్యా యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

అనంతపురం పట్టణం బస్టాండ్ సమీపంలోని ఎటిపి-7 శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజిఎం సుబ్బారెడ్డి, తిరుమలేష్ విచ్చేశారు. ప్రిన్సిపాల్ పర్వీన్, చంద్రమోహన్, ఉపాధ్యాయుల సమక్షంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమాలు ముగిసిన అనంతరం పిల్లల డాన్స్, నాటికలు, క్లాసికల్ నృత్యాలను చేసిన వారిని అభినందించి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. తరువాత ప్రిన్సిపాల్ పర్వీన్ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి అవ్వడానికి సహకరించిన డీన్ చంద్రమోహన్‌కి, ఆర్ట్ మేడంకి, ప్రీ ప్రైమరీ, హైస్కూల్ ఇన్‌చార్జ్‌లకు అభినందనలు తెలియజేశారు.

క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

పేద గిరిజన విద్యార్థులకు చదివే ఆస్తి

-రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్

అనంతపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణంలోని స్థానిక నవోదయకాలనీలో గిరిజన బాలికల గురుకుల పాఠశాలను శనివారం ఉదయం ఆకస్మికంగా ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యాశంకర్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేద గిరిజన విద్యార్థులకు చదువే ఆస్తి అని పేర్కొన్నారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థినీలకు ప్రభుత్వం కోరుకున్న విధంగా విద్యతోపాటు ఇతర వసతులు కల్పించాలన్నారు. వసతి గృహంలోని విద్యార్థుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారాన్ని పరిశీలించారు. గిరిజన విద్యార్థినిలు విద్యలో రాణించాలన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలు గిరిజనులకు అందించడమే లక్ష్యంగా ఎస్టీ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్, భాస్కర్‌నాయక్, చిన్న శంకర్‌నాయక్, రామాంజినేయులు, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈడిగ సాధికారత కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జయప్రదంచేయండి

అనంతపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో

.తెలుగు దేశం పార్టీ బిసి విభాగం ఈడ

04ATP24_04ATP24.qxd 24-12-2022 PM 11:25 Page 1

సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్ళాలి

- వైసీపీ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులతో ఎమ్మెల్యే వైవీఆర్ సమీక్ష

పామిడి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ప్రజల ధరికి చేరుస్తూ సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్ళాలని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశించారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు శనివారం గ్రామపంచాయతీ పరిదిలోని సచివాలయ ఉద్యోగులు, విఆర్‌ఓలతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై ఎంపిడిఓ ప్రభాకర్‌తో కలిసి గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు. సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల అలసత్వాన్ని ప్రదర్శించవద్దని బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాల ను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వ రాజ్యాన్ని స్థాపించి స్వర్గీయ వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలన్నీ నేరుగా ప్రజల ధరికి చేర్చాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సచవాలయ వ్యవస్థను రూపొందించి మీకు ఉద్యోగాలను కల్పించారని అందు వల్ల మీరంతా సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరిస్తూనే పథకాలను ప్రజలకు చేరవేస్తూ అభివృద్ధికి పాటుపడాలని దిశానిర్దేశం చేశారు. సచివాలయ ఉద్యోగులు, విఆర్‌ఓలతో వైసీపీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించటం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం.. వైవీఆర్ : రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 10, 11, 12వ వార్డుల్లో శనివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం

.సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రతి ఇంటికి ప్రభుత్వం అదిస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచర్లను అందజేశారు. రాష్ట్రా భివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అన్నివర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధికి చేయూ తనందిస్తున్న జగన్మోహన్‌రె డ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆదరించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, రాష్ట్ర కిసాన్‌సెల్ కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, మైనార్టీసెల్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బిబి ఎస్ ఆపిఫ్, నాయకులు జానకిరామిరెడ్డి, చుక్క లూరు రామకృష్ణారెడ్డి, జోజోడే కుమార్, పార్వతీశ్వర్‌రెడ్డి, పి.కొండిపురం సునీల్‌రెడ్డి, నీలూరు రమణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కొడవండ్ల రామాంజనేయులు, ఆర్.సి.వెంకట్రామిరెడ్డి, తవిశెల కృష్ణారెడ్డి, మునగల రంగనాయకులు, హరి నాథ్‌రెడ్డి, నక్కా ఓబుళేసు, నారాయణస్వామి, రామచంద్ర, జనార్దన్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, వేణుగో పాల్‌రెడ్డి, రజాక్, చుక్కలూరు రామచంద్రారెడ్డి, తిక్కస్వామి, రాజశేఖర్, లింగన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు మధర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

వార్త ప్రభావం

అగళి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

అగళి సంత మార్కెట్ వద్ద ఉన్న మధర్‌ప్లాంట్‌ను శనివారం స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి ప్రారంభించారు. ప్రభాత వార్తలో ఇప్పటికీ ఐదు సార్లు వరుస కథనాలను ప్రచురించడంతో అటు అధికారులు.. ఇటు ప్రజా ప్రతిని ధులు ఎట్టకేలకు స్పందించి మధర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. వెనుకబడిన ప్రాంతంలో మంచినీటిని సేవించక ప్రజలు ఇతర నీటిని సేవించి ఎన్నో రోగాల భారిన పడ్డారని, పేదలకష్టాలను గుర్తెరిగిన ఎమ్మెల్యే అధికారులపై మధర్‌ప్లాంట్ పనులు త్వరగా ప్రారంభించే విధంగా ఒత్తిడి చేయడంతో ఆది వారం రోజు ఆ కల సాకారం అయింది. 2.93 కోట్లతో అప్పటి తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో అది పనులకు శంకుస్థాపన చేశారు. అంతలో ఎన్నికలు రావడంతో ఆ పనులు నిలిచిపో యాయి. ప్రస్తుత ఎమ్మెల్యే తిప్పేస్వామి అధికారులపై ఒత్తిడి తెచ్చి పనులను పూర్తి చేయించారు. మండలంలో ఆర్డియు 18 యూనిట్లను ప్రారంభించారు. ఆర్‌డియు అనగా అవి వాటర్ ట్యాంకులు. ఇక్కడ సంత మార్కెట్‌లో బోర్లను వేయించి నీటిని శుద్ధి చేసి, ఈ 18 గ్రామాలకు స్టీల్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయిస్తారు. అక్కడి నుంచి బిందె ఐదు రూపాయల ప్రకారం శుద్ధ నీటిని కొనుగోలు చేయవచ్చు. ఆ యూనిట్‌ను ప్రారంభించడం హర్షదాయకం అన్నారు. నీ కార్యక్రమంలో స్థానిక వైస్ఆర్‌సిపి నాయకులు సర్పంచు లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, ఎంపిటిసి సురేష్, కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ బిదు రమ్మ చంద్రప్ప, కన్వీనర్ మహేంద్ర, మాజీ కన్వీనర్ శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి శివన్న, జయరా మప్ప, లక్ష్మిపతి, సతీష్, కృష్ణ, షమివుల్లా, అధికారులు డిఇ మను నాయక్, జెఇ విజయ్‌కుమార , సైట్ ఇంజినీర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మధర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

.గెలుపు ఓటమిల కంటే క్రీడా స్ఫూర్తి ముఖ్యం - జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

.గెలుపు ఓటమిల కంటే క్రీడా స్ఫూర్తి ముఖ్యమని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల పోలీసులకు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. తాడిపత్రి సబ్ డివిజన్ పోలీస్‌జట్టు, జిల్లా ఏఆర్ పోలీస్ జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. జిల్లాఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ రెండు జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారం భించారు. ముందుగా పరిచయ కార్యక్రమం ఆ తర్వాత ఎస్పీ, అదనపు ఎస్పీలు బ్యాటింగ్, బౌలింగ్ చేసి పోలీసు క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపారు. తాడిపత్రి సబ్ డివిజన్ జట్టుకు డిఎస్పీ చైతన్య కెప్టెన్‌గా ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నిత్యం విధుల్లో బిజీగా ఉండే పోలీసు సిబ్బంది మానసికోల్లాసం కోసం ఇలాంటి క్రీడలు నిర్వహించడం పోలీసు శాఖలో ఆనవాయితీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, స్పెషల్ బ్రాంచి సిఐ చక్రవర్తి, ఆర్ఎస్ఐలు రాజశేఖర్‌రెడ్డి, ప్రదీప్ సింగ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, శ్రీనివాసుల నాయుడు, ఆనందబాబు, సరోజ తదితరులు పాల్గొన్నారు.

టాస్ వేస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

బ్యాటింగ్ చేసి క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్పీ

శ్రీ లక్ష్మినరసింహుని సేవలో రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్

- కాకర్ల చెన్నారెడ్డి కుటుంబానికి పూర్ణకుంభ స్వాగతం

ఉరవకొండ, డిసెంబర్ 24 ప్రభాతవార్త

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళం లో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామిను శనివారం రాష్ట్ర సమా చార హక్కు కమీషనర్ కాకర్ల చెన్నారెడ్డి దర్శించుకున్నారు. కమీషనర్ కాకర్ల చెన్నారెడ్డి కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకోగానే ఆలయ అధికారులు అర్చ కుల తో పూర్వకుంభ స్వాగతం పలికారు. కమీషనర్ కుటుంబం శ్రీ లక్ష్మి నరసిం హస్వామిని దర్శించుకోగా అర్చకులు క్షేత్ర విశిష్టతను వారికి తెలియ జేసి తీర్థ ప్రసాదాలు అందించారు.

దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ యం. రామాంజినేయులు స్థానిక ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్ కుమా ర్‌తో కలిసి కమీషనర్ కాకర్ల చె న్నారెడ్డిను పట్టువస్త్రంతో సన్మా నించి శ్రీవారి చిత్రపటాన్ని అం దించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.బ్రహ్మయ్య, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ జె.లక్ష్మినారాయణ తదిత రులు పాల్గొన్నారు.

కమీషనర్‌కు శ్రీవారి చిత్రపటాన్ని అందిస్తున్న దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్

యేసు క్రీస్తు తన రక్తంతో మన పాపాలను కడగడానికి అవతరించారు

- యేసు క్రీస్తూ జన్మించిన పవిత్ర దినం మీ జివితాలకు కావాలి పర్వదినం - ఆకాంక్షించిన ప్రభుత్వ విఫ్ కాపు

రాయదుర్గంటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త)

యేసు క్రీస్తు తన రక్తంగా మన పాపాలను కడగడానికి అవతరించిన దేవుని కుమారుడు యేసు క్రీస్తు పుట్టిన పవిత్రమైన దినం మీ జీవితానికి కావాలి పర్వదినమని కోటి దీపకాంతులతో మీ చిరునవ్వులుగా మారాలని ప్రభుత్వ రాయదుర ం ఎమె ్మల్యే కాపు రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం క్రిస్ మస్ పండుగను సందర్భంగా క్రిస్ మస్ పండగను మీ ఇళ్లలో ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని.. అలాగే అయూష్య ఆరోగ్యాలతోపాటు అష్ట ఐశ్వర్యాలతో పాటు జీవిత కాలం ప్రశాంతంగా జీవించాలని యేసు కృపా కటాక్షం కలుగాలని ఆయన క్రిస్ మస్ వేడుకలు జరుపుకుంటున్న ప్రతి కుటుంబా నికి శుభాకాంక్షలు తెలియజేసారు.

ప్రభుత్వ విప్ కాపు

ఈ నెల 31లోపు ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించకపోతే పట్టాలు రద్దు చేయండి

- కలెక్టర్ బసంత్‌కుమార్

కొత్తచెరువు, డిసెంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ళు క్రింద జగనన్న హౌసింగ్ లే ఔట్లలో చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలను ఈ నెల 31వ తేదిలోపు చేపట్టకపోతే వారి యొక్క పట్టాలను రద్దు చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశి ంచారు. మండల కేంద్రమైన కొత్తచెరువులో జగనన్న లే ఔట్లను శనివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఇళ్ళ నిర్మాణాల తీరుపై అధికారులతో ఆరాతీశారు. జగనన్న లే ఔట్లలో తొలిదశలో 693 ఇళ్ళ పట్టాలను మంజూరు చేయడం జరిగిందని, సర్వే నెంబర్ 392లో 192 ఇళ్ళపట్టాలు, సర్వే నెంబర్ 483 లో 358, సర్వే నెంబర్ 384లో 143, రెండవ విడతలో 384సర్వే నెంబర్ నందు మరో మారు 145 ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. వీటిలో మొత్తం 85 మాత్రమే ఇళ్ళ నిర్మాణాలు పూర్తయినట్లు సంబంధిత అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ, బేస్మెంట్ స్థాయిలో ఉన్న ఇళ్ళ నిర్మాణం ముందుకు కదలడం లేదని, వెంటనే త్వరగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణం చేపట్టని లబ్ధిదారులకు వారం లేదా ఈ నెల 31వ తేదిలోపు ఇళ్ళ పట్టాలను రద్దు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ పిడి చంద్రమౌ ళిరె డ్డి, హౌసింగ్ డిఇ నాగరాజు, హౌసింగ్ జెఇ రమణారెడ్డి, ఎంపిడిఓ సిద్ధారె డ్డి, డిప్యూటీ తహశీల్దార్ వెంకటరెడ్డి, ట్రాన్స్‌కో ఎఇ వెంకటేష్ నాయక్, వి ఆర్ఓ శ్రీనివాసులు, సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ సిబ్బందితో వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

నగరంలో శరవేగంగా అంతర్గత రోడ్ల అభివృద్ధి - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త

నగరంలో శరవేగంగా అంతర్గత రోడ్లు అభివృద్ధి చేపడుతున్నట్లు నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 48వ డివిజన్ పరిధిలో చేపట్టనున్న సిమెంట్ రోడ్ పనులకు శనివారం మేయర్ మహ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కార్పోరేటర్ శ్రీనివాసులులతో కలిసి భూమి పూజ చేశారు. త్వరితగతిన నాణ్యతతో పనులు పూర్తి చేయించాలని అధికారులకు వారు సూచించారు. అదే విధంగా కోవూరు నగర్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగామేయర్ మాట్లాడుతూ.. నగరంలో సిమెంట్ రోడ్ల ఏర్పాటుతోపాటు డ్రైనేజీలను కూడా ఏర్పాటు చేసి పారిశుద్ధ్య మెరుగునకు చర్యలు చేపట్టామన్నారు. నగరంలో 15వ ఆర్థిక నిధులను రూ.18.92 కోట్లతోపాటు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సచివాలయంకు రూ.20 లక్షలు వెచ్చించి నగరంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామన్నారు. నగరంలో ప్రధాన రహదారుల అభివృద్ధితోపాటు అన్ని డివిజన్ల పరిధజలోని రహదారుల అభివృద్ధికి అత్యధికంగా నిధులను కేటాం ఐం చడం జరుగుతోందన్నారు. అదే విధంగా నగరంలో పెద్ద ఎత్తు 2న మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించే దిశగా చర్యలు చేప ట్టామని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో కార్పోరేటర్లు ఇసాక్, చంద్రమో హన్, సైఫుల్లా బేగ్, అనిల్‌కుమార్‌రెడ్డి, శేఖర్‌బాబు, నాయకులు ఖాజా, రవి, వెంకటేష్, రామచంద్ర, కిషోర్, డిఈ రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఏఈ శంకర్‌తోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్గత రోడ్లకు భూమి పూజ చేస్తున్న మేయర్ వసీం

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుని అభివృద్ధికి అండగా నిలుద్దాం

- పోస్టర్ల ఆవిష్కరణలో ఎమ్మెల్సీ శివరామిరెడ్డిపిలుపు

అనంతపురం సిటీ, డిసెంబర్ 24 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిలను గెలిపించు కుని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి అండగానిలు ద్దామని ఎమ్మెల్సీ ఎన్నికల ఉమ్మడి అనంతపురం జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్న పూస రవీంద్రారెడ్డితో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిద్దామన్న పోస్టర్లను ఎమ్మెల్సీ శివరామిరెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా మూడు రాజధానుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో, మద్రాసు నుంచి విడిపోయిన సందర్భంలో జరిగిన నష్టం భవిష్యత్తులో పునరావృతం కారాదన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కారాదన్న ముందస్తు జాగ్రత్తతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి మూడు ప్రాంతాల సమాన అభివృద్ధి లక్ష్యంతో న్యాయ, శాసన, పరిపాలన రాజధానులను మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాలు సమాన అభి వృద్ధి సాధించే దిశగా ప్రయత్నం చేస్తున్నార న్నారు. అదే విధంగా మూడు న్నరేళ్ల పాలనలో ప్రతి ఇంటికీ, ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగే దిశగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారన్నారు. మార్చిలో జరగనున్న పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ సిపి అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిలను గెలిపించుకుని రాష్ట్రంలోని మూడు ప్రాంతాల అభివృద్ధికి అండగానిలవడంతోపాటు 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ మరో మారు విజయానికి ఎమ్మెల్సీ ఎన్నికలు నాందిగా పలుకు దామని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చామలూరు రాజగోపాల్, పిఆర్‌టియు ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్‌కుమార్‌రెడ్డి, తోపాటు పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఊరుకోబోమ్

- శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారుశ్రావణిశ్రీ

గార్లదిన్నె, డిసెంబర్ 24 ప్రభాతవార్త

శింగనమల కస్తూర్బా పాఠశాలలో గత నెలలో కలుషిత ఆహారం తిని సుమారు 87 మంది విద్యార్థులు ఆసుపత్రిపాలు కావడం, ఆ రోజుల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు మరోసారి ఇలాంటి సంఘటన జరగకండా చూస్తామని చెప్పి నెల గడవక ముందే అదే పాఠశాలలో మరోసారి విద్యార్థులు ఆసుపత్రిలో చేరటం తీవ్రంగా ఖండిస్తున్నామని శింగనమల టిడిపి ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శనివారం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినీలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వలన విద్యార్థులు ప్రాణాలు ఫణంగా పెట్టి చదువుకోవాల్సిన తీరు ఏర్పడింది. విద్యార్థుల భోజనాలపై నిర్లక్ష్యం చేస్తున్న సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, కస్తూర్బా పాఠశాలలో పనిచేస్తున్న పిఓల ను, వార్డెన్‌లను, ఎస్ఎస్ఎస్ఏ అధికారి తిలక్ సాగర్‌లను వెంటనే తొలగించా లని, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రుల తరుపున తెలుగు దేశం పార్టీ పోరాడుతుందని బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు. వారికి ధైర్యం చెప్పారు.

చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శిస్తున్న బండారు శ్రావణిశ్రీ

ప్రణాళికా బద్ధంగా వ్యవసాయానికి నీరు వినియోగించాలి

- జిల్లా భూగర్భ వనరుల అధికారి రాజశేఖర్ రెడ్డి

పుట్టపర్తి, డిసెంబర్ 24, ప్రభాతవార్త

ప్రణాళిక బద్ధంగా వ్యవసాయ సాగుకు రైతులు నీటిని వినియోగించాలని శ్రీ సత్యసాయి జిల్లా భూగర్భ జల వనరుల శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లాలోని బుక్కపట్నం మండలం గూనిపల్లి గ్రామంలో పంట-నీరు ప్రణాళికపై రైతులకు శిక్షణ, అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రైతాంగం పంటలు, జలవనరుల వినియోగముపై అవగాహన కలిగిఉండాలన్నారు. ఖరీఫ్, రబీ పంటలు ప్రారంభదశలోనే నీటి ప్రణాళికలు అధికారులతో కలసి సిద్ధం చేసుకోవాలని, దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే ఉమ్మడి అనంతపురం జిల్లా లాంటి రైతాంగం జలవనరుల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అతివృష్టి, అనావృష్టి వర్షాభావ పరిస్థితులపై ఈ ప్రాంతంలోని రైతాంగం గత అనుభవాలను గుర్తుంచుకొని ముందుకు సాగాలన్నారు. నెలవారి వర్షపాతం, పంటల సాధారణ సమస్యలు ఖరీఫ్, రబీలలో రైతులు వేసిన పంటల విస్తీర్ణం, నీటి అవసరం, నీటి యాజమాన్య పద్ధతులు వంటి అనేక అంశాలపై రైతులతో పాటు అధికారులు సమన్వయంతో కూడిన అవగాహన కలిగి ఉండాలన్నారు. గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉమ్మడి అనంత, శ్రీ సత్యసాయిజిల్లాల్లో భూగర్భ జలాలు సమృద్ధి గా ఉండడం చారిత్రాత్మక విషయమన్నారు. జలవనరుల శాఖ ఎపిడి కె.పి. తిప్పేస్వామి మాట్లాడుతూ, భూగర్భ జలాలు చెరువు ప్రభావిత ప్రాంతాలలో నీటి లభ్యత, ఖర్చు కంటే మిగులు జలాలు అధికంగా ఉన్నాయన్నారు. రబీపంటల ప్రకారం ఈ యేడాది ఏ పంటకు సరిపడ నీటి లభ్యత ఉందో ప్రణాళికలు వేసుకోవాలన్నారు. ఆరుతడి పంటలు, చిరుధాన్యాలు వాణిజ్య పంటలు, ఆరుతగిపంటలు వంటి వాణిజ్య పంటలు కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలు వేసుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాల న్నారు. ఈ కార్యక్రమంలో భూగర్భ జల వనరుల శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డితో పాటు ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది చెరువు ఆయకట్టు రైతులు, ప్రజలు తదితరులు తెలిపారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా భూగర్భ జల వనరుల శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి

ఒక్క అవకాశం ఇస్తే.. ప్రజలను కష్టాల్లోకి నెట్టారు

- అర్బన్ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

- నీటి సమస్యను పరిష్కరించాలని కోరిన స్థానిక ప్రజలు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

.ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే.. పన్నుల మోతతో ప్రజలను కష్టాల్లోకి నెట్టారని అర్బన్ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆరోపించారు. శనివారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అర్బన్ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, నారాయణ పురం పంచాయితీ పరిధిలోని తపోవనంలో పర్యటించారు. ప్రజలు సమస్యలతో స్వాగతం పలికారు. సుశీలమ్మ అనే మహిళ నీటి సమస్యతో సతమతమవుతున్నామని పేర్కొన్నారు. కాలనీలో ఏఇంటికి వెళ్లినా నీటి సమస్య పరిష్కరిచాలని పేర్కొన్నారు. ఇంటి పట్టా ఉన్నా ఇల్లుకట్టకోలేక ఉన్నామని, పెన్షన్లు తొలగిస్తున్నారని, రేషన్ కార్డు తొలగించారని మరి కొం దరు, ఇలా ప్రజలు సమస్యలను ఏకరువు పెట్టారు. ఇంటింటికీ తిరుగు తూ.. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ ప్రభాకర్‌చౌదరి ప్రజల సమస్యలు తెలుసుకుని, ప్రభుత్వ వైఫల్యాలలను వివరిస్తూ, కరపత్రాలు అందజేశారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఆలోచించాలని, మంచి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని పేర్కొన్నారు. ఇంకా ఎన్నికలు చాలా దూరంలో ఉఆన్న యని,ప్రజల సమస్యలు తెలుసు కుందామని వచ్చానన్నారు. ఈ మూడు సంవత్సరాల కా లంలో అభివృద్ధి ఎక్కడైనా కనిపిస్తోందా అన్నారు. ఎక్కడ చూసినారోడ్లు గుంతల మయం గాఉన్నాయని, నగరంలో మూడు సంవత్సరాల కాలంలో తట్టెడు మట్టి అయినా వేశారా అని ప్రజలను అడిగారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రజలు అన్ని సమ స్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. తెలుగు దేశం ప్రభుత్వంతోనే నగర అభివృద్ధి సాధ్యమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలోనగర అధ్యక్షులు మారుతి కుమార్ గౌడ్, టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ పిఎం లక్ష్మిప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్డయర్శి కూచి హరి, టిడిపి తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న, టిడిపి మహిళ్ళా నగర అధ్యక్షురాలు విజయ శ్రీరెడ్డి, మహిళ అధికార ప్రతినిధి సంగా తేజశ్విని, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, జిల్లాఉపాధ్యక్